www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -173 బుధవారం 24 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

### అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల

# ప్రదానోత్సవం

**దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న మోహన్‌లాల్**

**ఉత్తమ నటులుగా షారుఖ్ ఖాన్, విక్రాంత్ మస్సే, ఉత్తమ నటిగా**

**రాణి ముఖర్జీలకు అవార్డుల ప్రదానం**



2లో

# మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలి



**కేంద్రం నిధులు కేటాయించాలి**

**ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు**

**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ**

**: మేడారం పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి**

**ములుగు, సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్రం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు ఈ దేశానికి మూల వాసులని , సమ్మక్క సారలమ్మ జాతర పోరాటా నికి, పౌరుషానికి ప్రతీకలని చెప్పారు. మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనకాడబోమ న్నారు. ఆలయాన్ని రాతి కట్టడాలతో నిర్మిస్తా మనీ, మహా జాతర నాటికి

మిగతా2లో...

### కెసిఆర్ కుటుంబ జల్సాలకు

# రాష్ట్రం తాకట్టు

- లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న

మిగతా2లో...



## మేమంతా గిరిజనేతరులమే...

**మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు**

**మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన**

**స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం

మిగతా2లో...

### ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను

# ఆశ్రయిస్తాం

**కృష్ణా,గోదావరి జలాల వాటాలో రాజీపడం**

**ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి**




**న్యూఢిల్లీ, సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు- వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టిఎంసిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందా లతో తాము ఏకీభవించడం లేదని,

మిగతా2లో...

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

**హైకోర్టులో సవాల్ చేసిన ఐఎఎస్ స్మితా సబర్వాల్**




**హైదరాబాద్ సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర

మిగతా2లో...



### తిరుమల బ్రహ్మోత్సవాలకు

# శ్రీకారం

**శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం**

**తిరుమల సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** రుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్త్రంగా అంకురార్పణ చేపట్టారు.

మిగతా2లో...

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు



2లో

### కెటిఆర్‌కు

# అరుదైన గౌరవం

**తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం**



**హైదరాబాద్ సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** :తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ-

మిగతా2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)



పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షే మం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో మధ్యాహ్నం 12.27 గంటలకు హెలికాప్టర్‌లో సీఎంతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పోరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్.. పుష్ప గుచ్చాలిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో సీఎం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అక్కడ నుంచి గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు సీఎం చేరుకున్నారు. వనదేవతలను దర్శించుకుని, 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ, పున:నిర్మాణం చేయనున్న పనులను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్, విస్తరణ డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఆలయ ఆవరణలోని చెట్లను సంరక్షించుకుంటూనే విస్తరణ ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు.అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహా జాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపట్టాలని, ప్రకృతికి దగ్గరగా ఆలయం ఉండేలా చూడాలని సూచించారు. జంపన్న వాగులో నీటి నిల్వలు ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధులు "గ్రీన్ ఛానల్"లో విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాము లైన వారి జన్మ ధన్యమవు తుందని, భక్తితో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని సీఎం తెలిపారు.


సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో తాను ఈ గడ్డ నుంచే పాదయాత్ర ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు.మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాకు వేల కోట్లు కేటాయిస్తున్నప్పుడు మేడారం జాతరకు ఎందుకు కేటాయించరని, దీనిపై కిషన్‌రెడ్డి ప్రధానిని ఒప్పించి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడారం మహా జాతరకు మళ్లీ వస్తానని.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతరను పునరుద్ధరించడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, బాలునాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఈవో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

---

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమిషన్

**• కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు**

**హైదరాబాద్, సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** :నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ,



అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్దపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమిషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

---

# గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

**• విచారణకు స్వీకరించిన సిజె ధర్మాసనం**




**హైదరాబాద్, సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో ప్రక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

## ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు

**హైదరాబాద్, సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డును సౌమ్య అందుకున్నారు. ఆమె ఆటలో చూపిస్తున్న ప్రతిభను సిఎం ప్రశంసించారు. మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డిని క్రీడాకారిణి సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్ అథారిటీ- ఎండి సోనీ బాలాదేవి, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.మహ్మద్ అలీ రఫాత్, ప్రధాన కార్యదర్శి పాల్గుణ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23:**71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అవార్డుల విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు, మలయాళం సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందజేశారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అలాగే ఉత్తమ నటుడి అవార్డును షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12th ఫెయిల్), ఉత్తమ నటి అవార్డును రాణి ముఖర్జీలకు (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ "దాదా ఫాల్కే పురస్కారాన్ని నేను అందుకుంటానని నేను కలలో కూడా ఊహించలేదు. ఇదంతా మ్యాజిక్‌లా అనిపిస్తోంది. ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది. ఈ పురస్కారం నా ఒక్కడికే కాదు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందుతుంది"అని అన్నారు.ఈ వేడుకలో టాలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా 'భగవంత్ కేసరి' ఎంపిక కాగా దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి పురస్కారాలు స్వీకరించారు. సాయి రాజేష్ (ఉత్తమ స్క్రీన్ ప్లే - బేబీ సినిమా), పివిఎస్ రోహిత్ (ఉత్తమ నేపథ్య గాయకుడు - బేబీ సినిమా), ప్రశాంత్ వర్మ (బెస్ట్ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్ - హనుమాన్ సినిమా), హర్షవర్ధన్ రామేశ్వర్ (ఉత్తమ నేపథ్య సంగీతం - యానిమల్ మూవీ), సుకృతి వేణి(ఉత్తమ బాల నటి - గాంధీ తాత చెట్టు) అవార్డులు అందుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన బలగం సినిమాలోని 'ఊరు పల్లెటూరు' అనే పాటకు ఉత్త మ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ జాతీయ అవార్డు అందుకున్నారు. హనుమాన్ సినిమాకు గాను బెస్ట్ యాక్షన్ విభాగంలో స్టంట్ కొరియోగ్రాఫర్లు నందు, పృథ్వీ జాతీయ పురస్కారాలు స్వీకరిం చారు. వివిధ విభాగాలలో విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను అందజేశారు.

## మేమంతా గిరిజనేతరులమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరపు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## తిరుమల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారు ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలోని పలు ప్రాంతాలను విద్యుద్దీపాల అలంకరణలతో కళ్లుమిరిమిట్లు- గొలిపేలా తీర్చిదిద్దారు. పూల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలను నేరుగా తిలకించేందుకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు.

## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం 24 సెప్టెంబర్ 2025

## కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో విద్యార్థులు రాణించారు



**ప్రజావినికిడి,(అంబర్ పేట్):** జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని లాండ్ స్కిప్ గార్డెన్‌లో కరాటే బెల్ట్ పరీక్ష నిర్వహించారు.సెన్సే రాపోలు సుదర్శన్,మాస్టర్ బి. విశ్వనాథం,కోచ్ నవీన్ నాయక్ ఆధ్వర్యంలో కామాక్షిపురం ప్లే గ్రౌండ్‌లో విద్యార్థులు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారు. యు.శ్రీకాంత్‌యు.బాలకృష్ణ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ 2వ డన్ గెలిచారు.ఉదయ్ శ్రీ, రక్షిత్ లకు బ్రౌన్ బెల్ట్‌లో డిప్లొమాలు లభించాయి.కోచ్ నవీన్ నాయక్ తల్లిదండ్రుల నిరంతర మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేటి ప్రపంచంలో కరాటే యొక్క ప్రాముఖ్యతను చెబుతూ విలువైన కళారూపాన్ని నేర్చుకోవాలని ఆయన ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించారు. కరాటే ఆత్మరక్షణను నేర్పించడమే కాకుండా క్రమశిక్షణ,నైతిక విలువలు,ఫిట్‌నెస్, మొత్తం శ్రేయస్సును కూడా పెంపొందిస్తుంది. గత 12 సంవత్సరాలుగా,కోచ్ నవీన్ నాయక్ కామాక్షిపురం ప్లే గ్రౌండ్‌లో అన్ని వయసుల వ్యక్తులకు ఉచిత కరాటే శిక్షణను అందిస్తున్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కరాటే ప్రయోజనాలను ఉపయోగించుకోవాలని కోరారు.

## ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో రోగులకు, వారి సహాయకులకు
# ఆసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రజావినికిడి, (నాంపల్లి):**
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.హుస్సైనీ (ముజీబ్), మంగళవారం ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు,వారికి సహాయంగా ఉన్న వారి బంధువులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తన తల్లిదండ్రులైన ఆసదుద్దీన్, అన్వరున్నీసా స్మారకార్థం ప్రతి వారం ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాకు ఎంతో ఆనందం, మానసిక సంతృప్తి లభిస్తాయి.కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయడం మనందరి కర్తవ్యం.పేద ప్రజలకు ఒక పూట భోజనం అందించడం ద్వారా వారి కళ్ళలో కనిపించే సంతోషం నన్ను మరింత ఆశీర్వదించినట్లుగా భావిస్తానని పేర్కొన్నారు.ఈ సేవను భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుర్రాడి శ్రీనివాస్ (హైదరాబాద్ జిల్లా



కార్యదర్శి), కె.ఆర్.రాజ్ కుమార్ (అసోసియేట్ ప్రెసిడెంట్), శ్రీధర్ (ఈ.సి.సభ్యుడు), ఖాదర్ (టి.ఎన్.జి.ఓ.ఎస్ యూనియన్, యాదాద్రి జిల్లా కార్యదర్శి),చంద్రశేఖర్ (ఎం.ఎన్.జె.క్యాన్సర్ హాస్పిటల్ కార్యదర్శి), సభ్యుడు శివ, (ఇ.ఎస్.ఐ.హాస్పిటల్ అసోసియేట్ ప్రెసిడెంట్) రాజ్ కుమార్,(ఈ.ఎన్.టి. హాస్పిటల్ అధ్యక్షుడు) రాజు,మహ్మద్ ముస్తఫా,సోఫియాన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.డాక్టర్ ముజీబ్ చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

## ఒంటరి వృద్ధ మహిళ మెడ లోనుంచి బంగారు గొలుసు అపహరణ...
# 3 గంటల లో చేదించిన పోలీసులు..








**ప్రజావినికిడి,(నాగోల్):**
నాగోల్ లో ఆనంద్ నగర్ రోడ్ నెంబర్ 4 లో శ్రీమతి ధూళిపాళ ధనలక్ష్మి వయసు 65 సంవత్సరాలు ఆమెకు ముగ్గురు ఆడ పిల్లలు వారికి వివాహ అనంతరం తన సొంత ఇంట్లోఒంటరిగా నివాసం ఉంటున్నది.మంగళవారం రోజు ఉదయం 10 గంటల సమయం లో మొఖానికి ముసుగు ధరించి వచ్చిన ఒక గుర్తు తెలియని మహిళ ఆమె వంట చేయు చుండగా ఇంటిలోకి ప్రవేశించి ఆమె మెడ లోని 1 తులం బంగారు గొలుసు లాక్కొని ఆమె నోటికి ప్లాస్టర్ వేసి వెళ్లిపోయింది.భయ ఆందోళనకు గురి అయిన మహిళ ఇంట్లో నుంచి బయటకు వచ్చి స్థానికుల కు తెలపగా పోలీస్ వారు వచ్చి ఆమె నుంచి ఫిర్యాదు స్వీకరించి నాగోల్ %డ% సి సి యస్ ఎల్బీనగర్ పోలీసులు సీసీ కెమెరా ల సహాయం తో నాగోల్ ఫతుల్లా గూడ సర్వే నెంబర్ 58 కు చెందిన మహిళ గా గుర్తించి 03 గంటల లో దొంగతనం చేసినమహిళలను చేదించి కూరగాయల దుకాణం నడిపే ప్రవంతి గా గుర్తించి పోలీసులు అదుపు లోకి తీసుకొన్నారు.

## దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గణపతి సహిత కార్యసిద్ధి ఆంజనేయ స్వామి,కాశీవిశాలాక్షీ సమేత స్ఫటిక విశ్వేశ్వర స్వామి వారి మందిరంలో విశేషమైన పూజలు



**ప్రజావినికిడి,(కొత్తపేట):ప్రతినిధి,**
కొత్తపేట్ డివిజన్ పరిధి మోహన్ నగర్ న్యూ ఆర్.బి.ఐ కాలని లోని శ్రీ లక్ష్మి గణపతి సహిత కార్యసిద్ధి ఆంజనేయ స్వామి,కాశీవిశాలాక్షి సమేత స్ఫటిక విశ్వేశ్వర స్వామి వారి మందిరంలో ఆలయ ధర్మకర్త చావ వెంకటేశ్వర్ రావు, ఈమని సూర్య నారాయణమూర్తి ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజులు విశేషమైన పూజలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఈమని సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ గత 13 ఏళ్ల నుండి ఇక్కడ దేవి శరన్నవరాత్రులు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగా సోమవారం నాడు తొలి రోజు అమ్మ వారికి విశేషముగా అభిషేకము ఉంటుందని అలాగే ప్రతిరోజూ అమ్మవారి ప్రీతికై చండీ సప్తశతి పారాయణము, లలితా అష్టోత్తర, సహస్రనామములతో కుంకుమ,అమ్మవారికి దశవిధ విశేష హారతులు,నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ ఎంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామని అన్నారు.9వ రోజు అక్టోబర్ 1న లక్ష్మీగణపతి,రుద్ర సహిత చండీ హెూమము, మహాపూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ ఉంటుందని కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కొరకు 9849377928 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

## హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ప్రజావినికిడి,(మీర్పేట్):**
మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35 డివిజన్లో తాగునీటి సరఫరా పై ఆరా తీశారు.సమస్యలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,స్థానిక ప్రజలకు తాగునీటి పైప్‌లైన్ల ద్వారా మురికి నీరు వస్తోందని తమ దృష్టికి తీసుకువచ్చిన కారణంగా ఈ సమీక్ష నిర్వహించామని తెలిపారు.ఎక్కడైతే పాత పైప్‌లైన్లు ఉన్నాయో అక్కడి నుంచి పాత పైపులు తొలగించి, కొత్త పైప్‌లైన్ వేయాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు శుభ్రమైన తాగునీరు నిరంతరాయంగా అందడం ప్రభుత్వ ప్రాధాన్యత అని కూడా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలో పర్యటించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్)**
గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం,స్నేహమయినగర్ కాలనీ,వినూత్న ఎంక్లేవ్,గాంధీనగర్, గాంధీనగర్ సౌత్, అఖిలాండేశ్వరి కాలనీ పూర్తిగా వరదముంపుకు గురి అయిన నేపథ్యంలో సుధీర్ రెడ్డి ఆయా కాలనీలలో పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులను కలిసి వాళ్ళ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని గుర్రంగూడ ఫారెస్ట్ లోని రాగికుంట నుండి గాంధీనగర్-స్నేహమైనగర్ -పీవీఆర్ కాలనీ-సామ నగర్ నుండి కుమ్మరికుంట వరకు వరదకాలువ నిర్మాణం కొరకు మరియు హరిహరపురం చెరువు నుండి వివేకానంద విగ్రహం,శివ సింధు చౌరస్తా శివాలయం,గౌతమి నగర్,బతుకమ్మకుంట మీదుగా కుమ్మరికుంట వరకు వరదకాలువ నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి వచ్చే సంవత్సరం వర్షాకాలం వచ్చే లోపు వరద ముంపు సమస్య తీర్చనున్నట్టు కాలనీవాసులకు సుధీర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనిల్ చౌదరీ,డివిజన్ భారస పార్టీ ఉపాధ్యక్షులు సందీప్ రెడ్డి,కాజా శ్రీనివాస్,రషీద్, నరేష్,అమర్థ్య,స్నేహమైనగర్ కాలనీ అధ్యక్షులు రామాంజనేయులు,హరిహరపురం కాలనీ గౌరవ అధ్యక్షులు కళ్లెం విష్ణువర్ధన్ రెడ్డి,అధ్యక్షులు శంకర్ గౌడ్,గాంధీనగర్ అధ్యక్షులు మల్లారెడ్డి,గాంధీనగర్ సౌత్ కాలనీ అధ్యక్షులు కృష్ణరెడ్డి,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ,గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## -కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి...!



**ప్రజావినికిడి,(హయత్ నగర్):**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నేడు మార్నింగ్ వాక్ భాగంగా డివిజన్లోని పద్మావతి కాలనీలో కాలనీవాసులతో కలిసి పర్యటించి కాలనీలో ఉన్నటువంటి వరద నీటి కాలువను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వర్షాలు పడుతున్న సమయంలో అత్యవసర పరిస్థితిలో తప్ప ఇళ్లలో నుంచి బయటకు వెళ్లకూడదని వారు కాలనీవాసులకు తెలపడం జరిగింది.
ఈ కార్యక్రమం కాలనీ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అమర్నాథ్ గౌడ్, చంద్ర శేఖర్, పేంటీ రెడ్డి,అంజి రెడ్డి, క్రిష్ణ రెడ్డి,వెంగల్ రెడ్డి, కుమార్ యాదవ్, శ్రీనివాస్ రావు,దయాకర్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల ముందే కులగణన వివరాలు ప్రకటించాలి: కల్వకుంట్ల కవిత

కులగణన సర్వే వివరాలు బయటపెట్టకుండా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసే ప్రయత్నంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర కనపడుతున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎక్స్ వేదికగా ఆరోపించారు. తమకు అనుకూలంగా ఉన్న చోట రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ప్రకటించేలోపే కులగణన సర్వే వివరాలు వెల్లడించి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని



నిరూపించుకోవాలని అన్నారు. హడావిడిగా ఎన్నికలు నిర్వహించి రాజకీయ ప్రయోజనం పొందడానికి ప్రయత్నిస్తే బీసీలకు అన్యాయం చేసినట్టే అని, గ్రామపంచాయతీల వారీగా కుల గణన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్ల పెంపు కోసం తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పని చేస్తున్నదని, రిజర్వేషన్ల పెంపు సాధించే వరకు పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## హలో షాద్ నగర్ జర్నలిస్ట్..
## ఛలో కందుకూరు శుభం గార్డెన్స్

- సంఘటితంగా ఉందాం నవ సమాజాన్ని నిర్మిద్దాం.!
- తరలి రండి జర్నలిస్టు సోదరులారా
- 26న జరిగే టిడబ్ల్యూ జేఎఫ్ 3వ మహాసభను విజయవంతం చేద్దాం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**హలో షాద్ నగర్ జర్నలిస్ట్...ఛలో కందుకూరు శుభం గార్డెన్స్..అంటూ జర్నలిస్టు లందరినీ సమూహబద్ధంగా పాల్గొని,మన ఐక్యతను,శక్తిని చాటుదామని పిలుపునిచ్చారు. టిడబ్ల్యూజేఎఫ్ షాద్ నగర్ యూనియన్ సభ్యులు..ఈ నెల 26న కందుకూరులో జరిగే మూడవ మహాసభను విజయవంతం చేద్దామని కోరుతూ పట్టణంలోని దేవి గ్రాండ్ హొటల్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మహాసభలో పాల్గొనడం ద్వారా జర్నలిస్టులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవచ్చు..జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ మహాసభ యొక్క ముఖ్య లక్ష్యం సోదరులారా కదలిరండి మహాసభను విజయవంతం చేయండి.ఈ సమావేశంలో టీడబ్ల్యూజెఎఫ్ కార్యదర్శి డివిజన్ నరేష్,టీ డబ్ల్యూజెఎఫ్ నాయకులు రాకేష్,భైరమోని మహేష్,సాయినాథ్ రెడ్డి,కృష్ణ,ఎస్బి బాలు,దిర్శనం శంకర్,ఇక్బాల్,వానరసి జగన్,రవి తేజ,మల్లేష్,నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తట్టి అన్నారం గ్రామంలో ఘనంగా ముగిసిన వారం రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంప్





**ప్రజావినికిడి,(తట్టి అన్నారం): ప్రతినిధి**
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,బేగంపేట్ ఎన్ఎస్-ఎస్ యూనిట్ -%××% (4),వాలంటర్లు 7 రోజుల ప్రత్యేక శిభిరాన్ని తట్టి అన్నారం గ్రామంలో పూర్తి చేశారు.ఈ ఎన్ఎస్ఎస్ క్యాంపు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఏ. క్రిష్ణయ్య,సీనియర్ ప్రొఫెసర్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం హాజరయ్యారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవలో పాల్గోనాలని అన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్ నిర్మాతలన్నారు.తట్టి అన్నారం గ్రామ మాజీ కాన్సిలర్ గీతా వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో పారిశుధ్యం, మహిళా విద్యా జల సంరక్షణ,అంటు రోగాలు,నివారించే కార్యక్రములను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. పద్మావతి, ఎన్ఎస్ఎస్ పిఓ వెంకటేశ్వర్లకు తను తెలియజేసి విద్యార్థుల సేవా భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.ఎన్ఎస్ఎస్ యూత్ మోటివేటర్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ,భారత ప్రభుత్వం యువజన క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపుకు హాజరైన విద్యార్థులకు జాతీయస్థాయిలో సాహస యాత్ర, జాతీయ సమైక్యత శిబిరాలకు జాతీయస్థాయిలో యువదినోత్సవాలు ప్రోత్సహించారు. ఉస్మానియ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎం. కుమార్ సారథ్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ.విద్యాసాగర్ నేతృత్వంలో 36 వేల మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామీణ ప్రాంతంలో శిక్షణ పొంది జాతీయస్థాయిలో రాణిస్తున్నారని అన్నారు.సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలెంటర్ యూనిట్ 4 జి. రోహిణి,మీనా, అర్చన,గాయత్రి, వారి అనుభవాలను తెలియజేస్తూ గ్రామ వారి ప్రజల నాయకుల ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపు ద్వారా గ్రామంలో డ్రగ్స్ వాడకం హానికరమని పరిసరాల పరిశుభ్రతమైన అవగాహన కల్పించడమే తమ అదృష్టంగా భావించామని అన్నారు.

---

## బంగారు మైసమ్మ గుడి జోలికి వస్తే ఖబడ్దార్..
### పీర్జాదిగూడ బంగారు మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు..భక్తులు..





**ప్రజావినికిడి,(మేడిపల్లి):**
70 ఏళ్ల చరిత్ర గల పీర్జాదిగూడ బంగారు మైసమ్మ దేవాలయం జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు , కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు.మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని బండి గార్డెన్ రోడ్డులో ఉన్న బంగారు మైసమ్మ దేవాలయంలో కమిటి సభ్యులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పానుగంటి బృందాకర్ గౌడ్ మాట్లాడుతూ, ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు సర్వే చేసి 70 సంవత్సరాల చరిత్ర గల బంగారు మైసమ్మ దేవాలయాన్ని తొలగించాలని అనడం పట్ల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు.వ్యవస్థాపక ధర్మకర్త కి.శే. పానుగంటి ఆంజనేయులు గౌడ్ కష్టపడి నిర్మాణం చేసి ప్రజలచే నిత్య పూజలు అందుకుంటున్న బంగారు మైసమ్మ అమ్మవారి దేవాలయం జోలికి రాకుండా లేటెస్ట్ టెక్నాలజీ వాడి ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం ఆలయం జోలికి వస్తే ప్రజా ఆందోళనకు సిద్ధం కావాలని ఆలయ కమిటీ సభ్యులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీరాంజనేయ స్వామి ఆలయ ఛైర్మన్ కవాడపు రాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పానుగంటి రాఘవ గౌడ్, పానుగంటి శివసాయి గౌడ్,పానుగంటి గుణాకర్ గౌడ్, సాయినగర్ కాలనీ అధ్యక్షుడు సత్తయ్య ముదిరాజ్,లోడె చంద్రయ్య, పీర్జాదిగూడ బిజెపి అధ్యక్షుడు యాదగిరి గౌడ్,రాజగోపాల్,గొరెగె శ్రీనివాస్,రాపోలు రాంరెడ్డి, సిద్దయ్య,పాండు గౌడ్,లోడె పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు అభివృద్ధి లో ముందుండాలి..
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
### నందిగామ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
నియోజకవర్గంలో నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప టెంపుల్ పృథ్వీ కాలనీలో హెచ్ఎండిఏ నిధుల నుంచి 80 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు శంకుస్తపన మరియు నర్సప్ప గూడ గ్రామంలో ఎమ్మెల్యే నిధులనుంచి 12 లక్షల రూపాయలతో అంగన్వాడీ కేంద్రంకి శంకుస్థాపన నర్సప్పగూడ చేగూర్ మధ్యలో బ్రిడ్జ్ హెచ్ఎండిఏ నిధులనుంచి 50 లక్షల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నర్సింహా యాదవ్,హరినాథ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ , కుమారస్వామి గౌడ్,చంద్రపాల్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట చార,కావాలి కృష్ణ,జగ్గా శేఖర్,నీరటి రవీందర్,నీరటి అశోక్,గుండాల నరేందర్,వీరేందర్ గౌడ్,గుండాల వేణుగోపాల్,బొమ్మగాళ్ళ నరసింహ,సుదర్శన్ గౌడ్,అంజి యాదవ్,శ్రీశైలం గౌడ్,ఎస్టీ సెల్ శ్రీను నాయక్,ఆనంద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి గూడ వద్ద శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్ట

**ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే వంతుగా రూ.3 లక్షలు విరాళం అందజేత**
**నిస్వార్థ సేవకుడు ఆంజనేయ స్వామి-షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఈ సృష్టి లోని జీవులకు బాధలు వచ్చినప్పుడు,లోకంలో పాపం హద్దు మీరినప్పుడు,దుష్టులను శిక్షించి,శిష్టులను రక్షించడం కోసం భగవంతుడు జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ చేస్తూ ఉంటాడనీ లోకంలో అధర్మం ప్రబలినపుడు భగవంతుడే స్వయంగా శిక్షిస్తాడని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.
ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో మంగళవారం ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గ్రామ వాస్తవ్యులు మాజీ ఎమ్మెల్యే ఆధ్యాత్మికవేత్త బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో జరిగిన పూజ హొమాల కార్యక్రమానికి పలువురు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా పూజల అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆలయ అభివృద్ధికి మూడు లక్షల రూపాయలను స్వయంగా బక్కని నర్సింహులు చేతులు మీదుగా దేవాలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరు విద్వేషాలకు విభేదాలకు తావు ఇవ్వకుండా అవి సృష్టించకుండా కలిసిమెలిసి మెలగాలని సూచించారు.ఈ లోకంలో ఆధ్యాత్మికమే మనిషికి సరైన మార్గం అని అన్నారు. దేవాలయాలను గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించడం భక్తి మార్గంలో ప్రజలను దారి మళ్ళించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్యాత్మిక చింతనలో గ్రామానికి ఆధ్యాత్మిక అండగా నిలబడడం మంచి పరిణామం అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవాలని సూచించారు మంచి మార్గంలో నడవాలని స్వార్థం కోసం ఇతరులను ఇబ్బంది పెట్టడం సరికాదని అలా చేస్తే దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం భగవంతుడే స్వయంగా చర్యలు పూనుకుంటాడని ఎమ్మెల్యే ఆధ్యాత్మిక ధోరణితో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పెద్ద చిన్న అనే గౌరవాలను అలవర్చుకోవాలని కోరారు.

### నిస్వార్థ సేవకుడు ఆంజనేయ స్వామి
### -మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

శ్రీరాముడి సేవకుడిగా నిరంతరం ఆయన వెన్నంటే ఉన్నాడు. కానీ ఏనాడు పదవులు కోరలేదు.ఆస్తులు ఆశించలేదు.అలాంటి ఆంజనేయ స్వామి ఆదర్శంగా నేటి రాజకీయాలు ఉండాలని కోరుకుంటున్నానని టీడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో ఆలయ పునర్నిర్మాణం,ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,
ఏ పురాణ ఇతిహాసాలను తిరిగేసిన ఆంజనేయ స్వామి చరిత్ర ప్రత్యేకంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఎప్పుడో తాతల కాలంలో నిర్మించిన పురాతన ఆలయం రహదారి విస్తరణ కారణంగా తొలగించాల్సి వస్తే ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.ఇందులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా భాగస్వామిగా ఉండడం,ఆర్థికంగా సహకరించడం అభినందనీయమని అన్నారు.ఆలయాల పట్ల వృద్ధులలో ఇంకా భక్తిశ్రద్ధలు ఉన్నాయని,యువకులు ఇంకా భక్తిశ్రద్ధలను పెంచుకొని ఆధ్యాత్మిక మార్గంలో నడిచి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,భీశ్వ రామకృష్ణ,లింగారెడ్డిగూడ అశోక్,సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి,బాలరాజు గౌడ్,రఘునాయక్,తాటి మల్లేష్,భాస్కర్ రెడ్డి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లికట్ట భవానిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, సన్మానం చేసిన ఆలయ కమిటీ సభ్యులు**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఫరూఖ్నగర్ మండలం ఎల్లికట్ట భవానిమాత దేవాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు,అభివృద్ధి కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముత్యాల రాజు,షాద్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,సీనియర్ నాయకుడు మురళీమోహన్ (అప్పి),దినేష్ రెడ్డి,శ్రీశైలం,రాజు,శ్రీపాద్ రెడ్డి, మల్లేష్,రామస్వామి, కుమార్,యదయ్య తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలను పొందారు. భక్తజనులతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## దేశం కోసం,ధర్మం కోసం భావితరాల భవిష్యత్తు కోసం,

# జీఎస్టీ తగ్గింపు మోడీ దసరా కానుక..

దీనివల్ల రాష్ట్రాలకు లాభమే తప్ప నష్టం లేదు..

సీఎం రేవంత్ రెడ్డి మాటలు అవగాహన లేనివి

జిఎస్టి ఫలాలను జనంలోకి తీసుకువెళ్తాం..

యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే..

స్థానిక సంస్థల ఎన్నికల్లో అంనీ స్తానాల్లో పోటీ..

రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ పీఠం కైవసం చేసుకుంటా

బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్..

మీడియా సమావేశంలో షాద్ నగర్ బిజెపి నేతలు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందే బాబయ్య,తదితరులు




**ప్రజావినికిడి,(షాద్ నగర్)**:దేశం కోసం"ధర్మం కోసం"నిరంతరం శ్రమించే ప్రధానమంత్రి మోదీ జీఎస్టీ తగ్గింపును భారతదేశ ప్రజలకు,తెలంగాణ ప్రజలకు దీపావళి కానుకగా అందిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్ అన్నారు. "నెక్స్ట్ జనరేషన్ జిఎస్టి సంస్కరణలపై" పట్టణంలోని అందే బాబయ్య కాంప్లెక్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఈనెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణల మీద ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని పెను మార్పులు చేసిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.దీనివల్ల సామాన్య మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.ముఖ్యంగా నిరుపేదలను, సామాన్యులను ఇబ్బంది పెట్టే వైద్యరంగంలో వైద్య బీమా పై జిఎస్టి పూర్తిగా ఎత్తివేయడం జరిగిందన్నారు.అదేవిధంగా ముఖ్యమైన ఔషధాలు,వైద్య సామాగ్రి మీద కూడా జిఎస్టి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందన్నారు.ఈ జీఎస్టీ ల కారణంగా సామాన్యుల ఆదాయంలో 20% ఆదా జరుగుతుందని స్పష్టం చేశారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బతిన్నదని,అయితే 2017 లో జీఎస్టీ తీసుకురావడం వల్ల ఆర్థిక పరిస్థితిని మేరుగుపరిచి 10వ స్థానంలో ఉన్న దేశాన్ని నాలుగో స్థానంలోకి ఆర్థికంగా తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం దేశ ఆర్థిక ఆదాయం గత 7 లక్షల కోట్ల నుండి 22లక్షల కోట్లకు పెరిగిందని,ఈ మెరుగైన స్థితిని గుర్తించి నాలుగు స్లాబ్ లలో జిఎస్టిని తగ్గించడం జరిగిందన్నారు.28 శాతం ఉన్న జీఎస్టీని 12 శాతానికి,12 శాతం ఉన్నదానిని 5% మార్చడం జరిగిందన్నారు.దీనివల్ల రైతులకు, నిరుపేదలకు ఎంతో న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. టీవీలు,ద్విచక్ర వాహనాలతో పాటు సామాన్యులు కొనుగోలు చేసే ప్రతి వస్తువు మీద జిఎస్టి భారం తగ్గుతుందని, ఆర్థిక వ్యవస్థలోను దేశం త్వరలో మూడవ స్థానానికి చేరుకుంటుందని అన్నారు.జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయం ఎక్కడా దుర్వినియోగం కాలేదని షాద్ నగర్ తో సహా పలుచోట్ల అత్యధిక రైల్వే స్టేషన్లు,జాతీయ రహదారులు,వందే భారత్ వంటి రైళ్ల సదుపాయం వీటి ద్వారానే అంది వచ్చిందని గుర్తు చేశారు.అదేవిధంగా వైద్య,విద్య వ్యవస్థలకు కూడా ఎంతో మేలు జరిగిందని ఆయా రంగాల్లో ఎన్నో నూతన విశ్వవిద్యాలయాలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.



### దేశం సురక్షితమైన పాలనలో ఉంది

ప్రతిపక్షాలు విమర్శించినట్లు దేశంలో ఎలాంటి వివాదాలు లేవని, అంతా ప్రశాంతంగా ఉందని ఆయన అన్నారు.మూడు కోట్ల జనాభా ఉన్న తమ దేశాన్ని అక్కడ నేపాల్ రక్షించుకోలేక పోతుందని,కానీ 140 కోట్ల జనాభా ఉన్న భారతావని మోదీ రక్షణలో పూర్తి సురక్షితంగా ఉందని పేర్కొన్నారు.కొన్ని దేశాల్లో గోధుమపిండి కోసం గొడవలు జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం పథకాల మీద దృష్టి పెడుతుందని ప్రతి పథకం కూడా నిజమైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో లబ్ధిదారులకు అందే ప్రతి 20 రూపాయల్లో నాలుగు రూపాయలు మాత్రమే అందుతుందని గతంలో రాజీవ్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు.బిజెపి పాలలో మాత్రం ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల వద్దకే చేరుతుందని అన్నారు.భారతదేశం ప్రపంచ దేశాలకు విశ్వ గురువుగా ఎదుగుతుందని అన్నారు.అందుకే గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి జరుగుతున్న అభివృద్ధి గురించి,జీఎస్టీ భారం తగ్గడం వల్ల వనగూరుతున్న ప్రయోజనాల గురించి వివరిస్తామని స్పష్టం చేశారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వి గాలి మాటలు

భారతీయ జనతా పార్టీపై,కేంద్ర ప్రభుత్వ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాలి మాటలు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ?7,000 కోట్ల ఆర్థిక భారం పడుతుందని సీఎం చెప్పున్నారు అని,కానీ ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో చెప్పడం లేదని అన్నారు.జిఎస్టి ఆలోచన గత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనిని,బిజెపి దానిని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు.యూరియా విషయంలోనూ కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఏమీ లేదని,ఇదంతా రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం అని అన్నారు.ఈవిడత స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని పదవులకు అన్నిచోట్ల పోటీ చేస్తుందని అన్నారు.రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని అన్నారు.స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని అన్నారు.నేతలు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,అందె బాబయ్య,డాక్టర్ విజయకుమార్, కక్కునూరు వెంకటేష్ గుప్త,దేపల్లి అశోక్ గౌడ్,హరి భూషణ్ పటేల్,మల్చలం మురళి,శ్యాంసుందర్ రెడ్డి,మోహన్ సింగ్,చెట్ల వెంకటేష్, రిషికేష్,అమడపురం నరసింహ గౌడ్,ప్రశాంత్,దిడ్డి గోపాల్,ఇస్నాటి శ్రీనివాస్,కల్వ యాదగిరి,సుధాకర్ అప్ప,నరసింహ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తాళ్ల శ్రీనివాస్ గౌడ్..



**ప్రజావినికిడి,(శంషాబాద్):** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చౌదర్ గూడ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కమ్మదనం వినోద్ గౌడ్, తాళ్ల నరేష్ గౌడ్, బత్తుల రాజేష్ గౌడ్, బత్తుల శ్రీనివాస్ గౌడ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవిగా అమ్మవారి దర్శనం..



**ప్రజావినికిడి,(కర్మన్ ఘాట్):**నవరాత్రోత్సవములలో రెండవ రోజు శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో శ్రీ గాయత్రి మాత అలంకారములో దర్శనమిస్తున్న అమ్మవారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### బిఆర్ఎస్ శ్రేణులకు హరీష్ రావు పిలుపు

సంగారెడ్డి **సెప్టెంబర్23 ప్రజావినికిడి,:**
స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సూచించారు. మంగళవారం మునిపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండి.. పల్లెలో గులాబీలా జెండాలు ఎగిరే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గడపగడపకు వివరించాలని హరీష్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గ్రామాల్లో గడపగడపకూ వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు-వేసినందుకు రాష్టంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురవుతున్నారో ప్రజలకు గడపగడపకూ తిరిగి ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు తప్పనిసరి.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు. కష్టకాలంలో పార్టీని బలోపేతం చేసేవారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటు-ందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మునిపల్లి
మాజీ ఎంపీపీ శైలజ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంతురి శశికుమార్, యువత అధ్యక్షుడు ఆనంద్, నాయకులు పెద్దలోడి వెంకటేశం, పెద్దలోడి మొగులయ్య, శంకరయ్య, విట్టల్, పాండు, నాగేష్, దత్తు, ఈశ్వరప్ప, సుధాకర్, పవన్ రెడ్డి, రవి తదితరులు ఉన్నారు.

## ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెరిగితే దక్షిణ తెలంగాణ ఎడారే :ఎన్.రాంచందర్ రావు

**సెప్టెంబర్23 ప్రజావినికిడి,:**



ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519 మీటర్ల నుంచి 524 మీటర్లకు పెంచాలనుకోవడం దక్షిణ తెలంగాణ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ కర్ణాటక ప్రభుత్వం భూ సేకరణ చేపట్టడం, భవిష్యత్తులో డ్యామ్ ఎత్తును పెంచే ప్రయత్నాలు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. కర్ణాటకలో ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అయినప్పటికీ కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను రక్షించడానికి, రైతులకు అన్యాయం జరకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు చొరవ చూపడం లేదని ఆయన ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపును ఆపకపోతే, దక్షిణ తెలంగాణ ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రాన్ని రక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బిజెపి వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక జూరాల, నాగార్జునసాగర్, పాలమూరు-రంగారెడ్డి, నెట్టెంపాడు, కల్వకుర్తి వంటి ప్రాజెక్టులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. హైడల్ పవర్ కోసం, రైతులకు సాగు నీరు కోసం కృష్ణానదిపై ఆధారపడ్డామని అన్నారు. కృష్ణా నదిపై ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపుతో రైతులకు నష్టం

# స్థానిక సమరం

# రిజర్వేషన్లు ఖరారు?

/హైదరాబాద్: **సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతోం ది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే ప్రధాన అంశంగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉంది. ఇక ఎంత మా త్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావడంతో ఆ ప్రక్రియ చివరి అంకానికి చేరింది. రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పం చాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు చేసి ప్రభుత్వానికి మంగళవారం అందజేసినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభు త్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జివోను జారీ చేస్తుంది. ఇందుకు అవసరమైన క్షేత్రస్థాయి ఏ ర్పాట్లు జరిగిపోయాయి.




ఇక రిజర్వేషన్లు కూడా తేలిపోవడంతో జిల్లాల్లో యంత్రాంతం సిద్ధంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీ లు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ సోమవారం రాత్రి వరకు ముమ్మరంగా సాగింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు, సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు, జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీ రిజర్వేషన్లకు 2024 కుల సర్వే వివరాలను పరిగణనలోకి తీసుకుని ఖరారు చేసినట్లు సమాచారం.

**42 శాతం బిసిలకు రిజర్వేషన్ అమలైతే ఇలా ఉండొచ్చు**

విశ్వసనీయ సమాచారం మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్ల విధానం అమలైతే బీసీలకు 13 జడ్పీ, 237 ఎంపీపీ, జడ్పీటీసీ, 2,421 ఎంపీటీసీ, 5,359 పంచాయతీ స్థానాలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారికంగా జీవో వచ్చిన తర్వాత మాత్రమే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక ఎస్సీ, ఎస్‌టి కులాలకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో 2,345 గ్రామ పంచాయతీలు, 90 జడ్పీటీసీలు, 95 ఎంపీపీలు, 1,011 ఎంపీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ని నిలబెట్టుకునేందుకు వీలుగా బిసిల రిజర్వేషన్లను పెంచేలా ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. మరోవైపు హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 సమీపిస్తుండటంతో ప్రభుత్వం జివో జారీ చేసి రిజర్వేషన్లను అమలు చేసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరిస్తోంది. దీంతో ఈ ప్రక్రియను కొనసాగించేందుకు గడువు పొడిగించాలని హైకోర్టును కోరే యోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో తదితర అంశాలపై రానున్న రెండు మూడు రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారికంగా ప్రకటన వస్తుందని సమాచారం. కాగా మరో వైపు ప్రభుత్వం నుంచి ప్రత్యేక జివో విడుదలైన తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధంగా ఉంది.

# మావోయిస్ట్ పార్టీలో గందరగోళం

**మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం**

**పార్టీకి సంబంధం లేదని వెల్లడి**

**వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన**

**ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం**



ఖమ్మం **సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** మావోయిస్ట్ పార్టీలో గందరగోళం నెలకొంది. అగ్రేతలు ఒక్కొక్కరే నేలకు ఒరుగుతున్నారు. పటిష్ట నాయకత్వం లేకుండా పోయింది. దీనికితోడు కోవర్ట్ ఆపరేషన్లు పార్టీ ఉనికినే దెబ్బతీస్తున్నాయి. మరోవైపు వరుస ఎన్÷-కౌంటర్లు పార్టీని తుడిచి పెట్టేలా చేస్తోంది. ఆపరేషన్ కగార్‌తో నేతలను మట్టుబెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ క్రమంలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని మావోయిస్టు సీనియర్
నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. దీంతో తేరుకున్న మావోయిస్టులు అది పార్టీ విధానం కాదని ప్రకటించింది. ఆయనను ఉద్యమద్రోహిగా ప్రకటించింది. మల్లోజులపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు-, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటు-ందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నా మంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేఖ విడుదల చేసిన క్రమంలో పార్టీలో గందరగోళం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు. మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతి లో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటు-న్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు- తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యం లో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది.ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు- మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు- తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటు-న్నట్టు- ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు- వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరు లతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు- పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు- 28 మంది కేంద్ర కమిటీ- సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు- పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల పక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు-, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు- వెల్లడించారు. తమ పార్టీ ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చల పక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్టు- పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు మల్లోజుల వ్యవహారంతో మావోయిస్టుల్లో భేదాభిప్రాయాలు బట్టబయలు అయ్యాయి.

# ఢిల్లీలో 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానం







న్యూఢిల్లీ, **సెప్టెంబర్23 ప్రజావినికిడి,:**
భారతీయ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం ఢిల్లీలో వైభవంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా విజేతలు అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాది జాతీయ వేదికపై తెలుగు సినిమా తన సత్తాను చాటింది. 'బేబి', 'బలగం', 'హనుమాన్' వంటి చిత్రాలు పలు కీలక విభాగాల్లో పురస్కారాలు గెలుచుకుని తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణంగా నిలిచాయి.
విధు వినోద్ చోప్రా నిర్మించి, దర్శకత్వం వహించిన '12%ష్ట్ర% ఫెయిల్' ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా నిలిచింది. ఈ చిత్రంలో అద్భుతమైన నటన కనబరిచినందుకు విక్రాంత్ మాస్సే, 'జవాన్' చిత్రానికి గాను షారుఖ్ ఖాన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును పంచుకున్నారు. 'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' చిత్రంలో తన నటనతో ఆకట్టుకున్న రాణీ ముఖర్జీ ఉత్తమ నటిగా పురస్కారం అందుకున్నారు.

**తెలుగు సినిమాకు దక్కిన గౌరవం**

ఈసారి తెలుగు సినిమా పలు విభాగాల్లో తనదైన ముద్ర వేసింది. 'బేబి' చిత్రంలోని 'ప్రేమిస్తున్నా' పాటకు గాను పీవీఎన్ఎస్ రోహిత్ ఉత్తమ నేపథ్య గాయకుడిగా ఎంపికయ్యారు. ఇదే చిత్రానికి సాయి రాజేష్ ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే రచయితగా అవార్డు గెలుచుకున్నారు. 'బలగం' సినిమాలోని 'ఊరు పల్లెటూరు' పాటకు కాసర్ల శ్యామ్ ఉత్తమ గీత రచయితగా జాతీయ పురస్కారాన్ని కైవసం చేసుకున్నారు. ఇక 'హనుమాన్' చిత్రానికి గాను జెట్టి వెంకట్ కుమార్ ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో పురస్కారం అందుకున్నారు. 'గాంధీ తాత చెట్టు' చిత్రానికి సుకృతి వేణి బండ్రెడ్డి ఉత్తమ బాలనటిగా ఎంపికయ్యారు.

**71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల పూర్తి జాబితా**

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: 12ఫెయిల్ (విధు వినోద్ చోప్రా)
ఉత్తమ నటుడు: షారుఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మాస్సే (12 ఫెయిల్)
ఉత్తమ నటి: రాణీ ముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే)
ఉత్తమ వినోదాన్ని అందించిన ప్రజాదరణ పొందిన చిత్రం: రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (కరణ్ జోహార్)
ఉత్తమ దర్శకత్వం: సుదీప్తో సేన్ (ది కేరళ స్టోరీ)
ఉత్తమ సహాయ నటుడు: విజయరాఘవన్ (పూక్కాలం), ఎం. ఎస్. భాస్కర్ (పార్కింగ్)
ఉత్తమ సహాయ నటి: ఊర్వశి (ఉల్లొళుక్కు), జానకి బోడివాలా (వశ్)
ఉత్తమ నూతన దర్శకుడు: ఆశిష్ అవినాష్ బెండే (ఆత్మపాంప్లెట్)
ఉత్తమ బాలల చిత్రం: నాల్ 2
ఉత్తమ బాలనటులు: సుకృతి వేణి బండ్రెడ్డి (గాంధీ తాత చెట్టు), కబీర్ ఖందారే (జిప్సీ), త్రీషా థోసర్, శ్రీనివాస్ పోకలే, భార్గవ్ జగతాప్ (నాల్ 2)
జాతీయ, సామాజిక, పర్యావరణ విలువలతో కూడిన ఉత్తమ చిత్రం: సామ్ బహదూర్
ఉత్తమ నేపథ్య గాయకుడు: పీవీఎన్ఎస్ రోహిత్ (బేబి - ప్రేమిస్తున్నా)
ఉత్తమ నేపథ్య గాయని: శిల్పా రావు (జవాన్ - చలేయా)
ఉత్తమ గీత రచయిత: కాసర్ల శ్యామ్ (బలగం - ఊరు పల్లెటూరు)
ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ (%ూాం+జ%): జెట్టి వెంకట్ కుమార్ (హను-మాన్)
ఉత్తమ స్క్రీన్‌ప్లే (ఒరిజినల్): సాయి రాజేష్ (బేబి), రామ్‌కుమార్ బాలకృష్ణన్ (పార్కింగ్)
ఉత్తమ సంభాషణలు: దీపక్ కింగ్రానీ (సిర్ఫ్ ఏక్ బందా కాఫీ హై)
ఉత్తమ సినిమాటోగ్రఫీ: ప్రసంతను మహాపాత్ర (ది కేరళ స్టోరీ)
ఉత్తమ సౌండ్ డిజైన్: సచిన్ సుధాకరన్, హరిహరన్ మురళీధరన్ (యానిమల్)
ఉత్తమ ఎడిటింగ్: మిథున్ మురళి (పూక్కాలం)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: మోహన్‌దాస్ (2018)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్: సచిన్ లోవలేకర్, దివ్య గంభీర్, నిధి గంభీర్ (సామ్ బహదూర్)
ఉత్తమ మేకప్: శ్రీకాంత్ దేశాయ్ (సామ్ బహదూర్)
ఉత్తమ కొరియోగ్రఫీ: వైభవి మర్చంట్ (రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ - ధిండోరా బాజే రే)
ఉత్తమ డాక్యుమెంటరీ: గాడ్ వల్చర్ అండ్ హ్యూమన్ (రిషిరాజ్ అగర్వాల్)
ఉత్తమ షార్ట్ ఫిల్మ్: గిధ్ (ది స్కావెంజర్) (మనీష్ సైనీ)
ఉత్తమ సినీ విమర్శకుడు: ఉత్పల్ దత్తా
దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం: మోహన్ లాల్

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

**వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే**

**కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ **సెప్టెంబర్23 ప్రజావినికిడి,:**
హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే , దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రయాపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విర్శలకు గురికాక తప్పదన్నారు.

# యూరియా కోసం తప్పని యాతన

**ప్రభుత్వ ప్రకటనలపై రైతుల మండిపాటు**




విజయవాడ **సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది యూరియా కొరత తీవ్రస్థాయిలో కనిపిస్తోంది. గతంలో ఎప్పుడు సహకార సంఘ కార్యాలయాలకు మహిళలతో సహా వెళ్లి యూరియా కావాలంటూ లైన్ లో నిలబడిన పరిస్థితులు అంతంత మాత్రమే. కానీ ఈ ఏడాది వ్యవసాయ అధికారులు లెక్కల ప్రకారం ... అవసరానికి మించి అమ్మకాలు చేసినట్లు- చెబుతుండగా, మరోవైపు రైతులు మాత్రం యూరియా లేదంటూ ఆందోళన చేస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. అసెంబ్లీలో సైతం మంత్రి అచ్చన్నాయుడు యూరియా కొరత లేదన్నారు. కావాలనే గందరగోళం సృష్టిస్తున్నారని చెప్పారు. కానీఈ పరిస్థితి మంగళవారం పలు గ్రామాల్లో నెలకొంది. రైతులు వేలల్లో ఉండగా, యూరియా కట్టలు మాత్రం వందల్లో సరఫరా జరిగింది. ఈ విషయమై అక్కడ వైసిపి నాయకులు మాట్లాడుతూ ... అధికారులు కాకి లెక్కలు చెబుతున్నారని ఆగ్రహించారు. వాస్తవ పరిస్థితులు చూస్తే యూరియా అవసరమైన స్థాయిలో సరఫరా జరిగితే రైతులు ఎందుకు రోడెక్కుతారని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే ఎక్కడైనా యూరియా అంటూ ఆందోళన చేస్తుంటే కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వం ఆదేశిస్తుందంటూ, ఉమా ఆవేదన చెందారు. మొత్తం మీద మంగళవారం పెనుగోలను లో 25 టన్నులు, రాజవరం 5 టన్నులు, ఊటు-కూరు 16 టన్నులు యూరియా సరఫరా జరిగింది. ఈ విషయమై వ్యవసాయ అధికారి వల్లభనేని హరీష్ మాట్లాడుతూ ... గత ఏడాది కంటే ఈ ఏడాది మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎక్కువ యూరియాను సరఫరా చేసి రైతులకు అందజేసినట్లు- తెలిపారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులు

**గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ**

**భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**



విజయవాడ, **సెప్టెంబర్23 ప్రజావినికిడి,:** శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండో రోజున విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి 'రుద్రగాయత్రి', 'లక్ష్మీగాయత్రి', 'విష్ణుగాయత్రి' అని గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తర్వాతే ఆయా దేవతలకు నివేదన చేస్తారు. సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్టానదేవత. ఆ తల్లి అధిష్టాన దేవత సూర్యభగవానుడు. కాబట్టి గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సూర్యుడు అనుగ్రహంతో ఆరోగ్యం లభిస్తుందని నమ్మిక. ప్రాతఃకాలంలో గాయత్రి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రి గాను, సాయంసంధ్యలో సరస్వతి గాను ఆమె భక్తుల పూజలు అందుకుంటుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందనీ, గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి. వరదాభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ దుర్గమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం కలుగుతాయని, పూజించిన వారికి సద్బుద్ధులు కలుగుతాయని,. పాపాలు నశిస్తాయని, అజ్ఞానం తొలగిపోతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది.దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకుంటుంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనక దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇస్తుంది. ఇంద్రకీలాద్రిపై గాయత్రి దేవిగా దర్శనం ఇస్తున్న దుర్గమ్మ దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. తెల్లవారు జామున 3 గంటల నుంచే దర్శనాలు ప్రారంభం అయ్యాయి. కాగా దసరా నవరాత్రులలో మొదటి రోజు భక్తజనం విశేషం గా తరలివచ్చారు. 60 వేల మందికి పైగా భక్తులు బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. తొలిరోజు పలు రకాల సేవల, దర్శన టికెట్ల రూపేణా రూ. 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ సిబ్బంది చెప్పారు.






# రౌఫ్ ఓవరాక్షన్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్

పాకిస్థాన్ పేసర్ హరీస్ రౌఫ్ ఓవరాక్షన్‌కు టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా గత ఆదివారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను భారత్ చిత్తు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా హరీస్ రౌఫ్ అతిగా ప్రవర్తించాడు. భారత ఆటగాళ్లతో పాటు అభిమానులను తన చర్యలతో కవ్వించాడు. అభిషేక్ శర్మతో గొడవకు దిగాడు.అయితే బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ అతను చేసిన సంజ్ఞలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. భారత్‌కు చెందిన 6 రఫేల్ జెట్ ఫ్లైట్స్‌ను కూల్చామని, యుద్ధంలో తమదే విజయమని పేర్కొంటూ 6-0 సంజ్ఞలు చేశాడు. అంతకు ముందు విమానాన్ని కూల్చేసినట్లు సైగలు చేశాడు. హరీస్ రౌఫ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ పాకిస్థాన్ మాత్రం అతని అండగా నిలుస్తుంది. ఆ దేశానికి చెందిన మహిళా క్రికెటర్లు, ఫుట్ బాల్ ప్లేయర్లు హరీస్ రౌఫ్‌కు అండగా 6-0 సంజ్ఞలు చేస్తున్నారు.అతని సతీమణి సైతం హరీస్ రౌఫ్‌ను వెనకేసుకొచ్చింది. మ్యాచ్ ఓడినా.. యుద్ధం మాత్రం తామే గెలిచామని క్యాప్షన్‌గా పేర్కొంది. అయితే ఈ మ్యాచ్ రోజే హరీస్ రౌఫ్‌కు అర్ష్‌దీప్ సింగ్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ బ్రేక్ సమయమో లేక మ్యాచ్ తర్వాతో తెలియదు కానీ.. హరీస్ రౌఫ్ సైగలను మడిచి పెట్టుకోవాలని సంజ్ఞలు చేశాడు. ఈ వీడియోతో పాటు హరీస్ రౌఫ్ సంజ్ఞలను ఎడిట్ చేసి కొందరు అభిమానులు సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ వీడియోను చూసిన నెటిజన్లు.. కౌంటర్ అదిరిపోయిందని కామెంట్ చేస్తున్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ ప్రయోగించిన 6 రఫేల్ జెట్లను కూల్చామని పాకిస్థాన్ అబద్దపు ప్రకటన చేసింది. ఇప్పటి వరకు ఈ 6 జెట్ ఫ్లైట్స్‌కు సంబంధించిన ఆధారాలను బయటపెట్టలేదు. కానీ ఆ దేశ ఆటగాళ్లు ఇదే విషయాన్ని పదే పదే చెప్పి నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.

# జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి వచ్చేనా?

ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో తన స్వదేశీ సిరీస్‌ను ప్రారంభించనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2న అహ్మదాబాద్‌లో ప్రారంభమవుతుంది. ప్రస్తుత ఇది టీమిండియా రెండవ టెస్ట్ సిరీస్ అవుతుంది. సెప్టెంబర్ 24న ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేస్తారు. దీనికి ముందు, ఆటగాళ్ల ప్లేస్‌మెంట్‌ల గురించి ప్రశ్నలు లేవనెత్తుతూ కొన్ని ఊహాగానాలు వెలువడ్డాయి. వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఇండియా-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనలేడు. ఇంగ్లాండ్ పర్యటనలో తన కాలి గాయం నుంచి అతను ఇంకా కోలుకోలేదు. దీంతో అతను సిరీస్ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. పంత్ గైర్హాజరీలో, ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ బాధ్యతలను చేపట్టనున్నాడు. నారాయణ్ జగదీశన్ రిజర్వ్ కీపర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.భారత టెస్ట్ జట్టులోకి అక్షర్ పటేల్ తిరిగి రావడం ఖాయం.




అతను భారత పిచ్‌లపై సమర్థవంతంగా పనిచేస్తాడు. అతను బ్యాటింగ్‌తో కూడా ఉపయోగకరంగా ఉంటాడు. ఇది అతని సహకారాన్ని పెంచుతుంది. అతనితో పాటు, టీమిండియా స్పిన్ విభాగంలో రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్ కూడా ఉంటారు.మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌లలో, మిగతా అన్ని స్థానాలు ఫిక్స్ అయ్యాయి. కానీ ఒక స్థానానికి కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్ మధ్య పోటీ ఉంది. దేశీయ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత నాయర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. కానీ, అక్కడ తనదైన ముద్ర వేయలేకపోయాడు. గాయం కారణంగా పడిక్కల్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. అతను ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఇటీవల ఇండియా ఏ తరపున అద్భుతంగా ప్రదర్శన ఇచ్చాడు. ఇతర బ్యాట్స్‌మెన్‌లలో, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్ ఎంపిక కావడం ఖాయం.ఫాస్ట్ బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ ఎంపికయ్యే అవకాశం ఉంది. వీరిలో బుమ్రా రెండవ టెస్ట్ మాత్రమే ఆడతాడని భావిస్తున్నారు. అతను ప్రస్తుతం ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. దీని ఫైనల్ సెప్టెంబర్ 28న జరగనుంది. మొదటి టెస్ట్ అక్టోబర్ 2న జరుగుతుంది. రెండింటి మధ్య నాలుగు రోజులు మాత్రమే ఉంటుంది. పనిభారం నిర్వహణను పరిగణనలోకి తీసుకుంటే, బుమ్రాకు మొదటి టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వవచ్చు.

# నేడు బంగ్లాదేశ్‌తో తలపడనున్న భారత్

- తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం




ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్టును సూపర్-4 మ్యాచ్‌లో చిత్తుగా ఓడించింది. ఇప్పుడు ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవడానికి నేడు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ బలహీనమైన జట్టు కావడం, గత మ్యాచ్‌లో బౌలర్లు, బ్యాటర్లు కొంత ఇబ్బంది పడటంతో ఈ మార్పులు అనివార్యం కానున్నాయి. బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అంత పెద్దగా భారీ మార్పులు ఉండకపోవచ్చు. అయితే కొన్ని వ్యూహాత్మక మార్పులు భారత్‌కు మేలు చేయవచ్చు. గత మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ లో 4 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన 3 మ్యాచ్‌లలో 11 ఓవర్లలో 92 పరుగులు ఇచ్చి కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడు. కాబట్టి బుమ్రా స్థానంలో టీమిండియా నంబర్ వన్ టీ20 బౌలర్ అయిన్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించవచ్చు. అలాగే వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ బ్యాటింగ్‌లో ఇబ్బందులు పడుతున్నాడు. పాకిస్తాన్‌పై 17 బంతుల్లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో సంజు శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు అవకాశం ఇవ్వొచ్చు.బంగ్లాదేశ్‌పై భారత్ తుది జట్టు (అంచనా)అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ / జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా / అర్ష్‌దీప్ సింగ్.








## అభిషేక్- గిల్ పై యోగరాజ్ సింగ్

# ప్రశంసల వర్షం

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించారు. ఈ మ్యాచ్ అనంతరం మాజీ క్రికెటర్ యోగరాజ్ సింగ్ వారిద్దరి ప్రదర్శనపై ప్రశంసల వర్షం కురిపించారు.అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను చూస్తుంటే వారికి 250 పరుగుల లక్ష్యం ఇచ్చినా దాన్ని ఛేదించగలరని యోగరాజ్ సింగ్ అభిప్రాయపడ్డారు. అయితే దీని కోసం వారు కనీసం 15 ఓవర్ల వరకు క్రీజులో నిలబడాలని ఆయన సూచించారు. "అభిషేక్ 12-15 ఓవర్ల వరకు ఆడాలని నేను కోరుకుంటున్నాను. జట్టు చాలా వరకు వీరిద్దరిపైనే ఆధారపడుతోంది." అని యోగరాజ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్తాన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఈ ఇద్దరూ కలిసి 105 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అందులో అభిషేక్ శర్మ 74 పరుగులు, శుభ్‌మన్ గిల్ 47 పరుగులు చేశారు.అదే సమయంలో శుభ్‌మన్ గిల్ తన తప్పుల నుంచి నేర్చుకోవాలని యోగరాజ్ సింగ్ సలహా ఇచ్చారు. "శుభ్‌మన్ గిల్ ఒకే రకమైన బంతికి రెండుసార్లు బౌల్డ్ అయ్యాడు. అతడు ఈ విషయంలో మెరుగుపడాలి. మీరు ఎంత గొప్ప ఆటగాడు అయినా సరే, ఆట కంటే గొప్పవారు కాదు. ఆటగాళు ఎప్పుడూ విద్యార్థిలా ఉండాలి" అని ఆయన సూచించారు.యువరాజ్ సింగ్ తండ్రి అయిన యోగరాజ్, అభిషేక్ శర్మ గురించి ఒక గొప్ప జోస్యం చెప్పారు. "అభిషేక్ శర్మ 20 ఓవర్ల పాటు క్రీజులో నిలబడితే, అతడు కచ్చితంగా 200 పరుగులు సాధించగలడు" అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే కపిల్ దేవ్ లాంటి దిగ్గజాలు యువ ఆటగాళ్లను తయారు చేయాలని యోగరాజ్ సింగ్ సూచించారు. "కపిల్ దేవ్ నా చిన్ననాటి స్నేహితుడు. అతడు గొప్ప క్రికెటర్. అతడికి క్రికెట్ గురించి చాలా తెలుసు. అతడి లాంటి దిగ్గజాలు కనీసం ఒకరిద్దరు ఆటగాళ్లను తయారు చేయాలి" అని యోగరాజ్ సింగ్ అన్నారు.

# హాంకాంగ్ సిక్స్‌స్ కోసం భారత జట్టు కెప్టెన్‌గా కార్తీక్


భారత మాజీ క్రికెటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెంటర్ దినేష్ కార్తీక్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. అతను మరోసారి టీమిండియా మాజీ స్పిన్ లెజెండ్ రవిచంద్రన్ అశ్విన్‌తో కలిసి మైదానంలో కనిపించనున్నాడు. నవంబర్ 7 నుంచి 9 వరకు జరిగే హాంకాంగ్ సిక్సస్ 2025 కోసం కార్తీక్ భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. కార్తీక్ మార్గదర్శకత్వంలో, బెంగళూరు గత సీజన్‌లో మొదటి టైటిల్‌ను గెలుచుకుంది. అతను తన అంతర్జాతీయ అనుభవం, కెప్టెన్సీ నైపుణ్యాలు, తుఫాన్ బ్యాటింగ్‌తో జట్టు పనిని సులభతరం చేయగలడు. కెప్టెన్‌గా నియమితులైన తర్వాత, కార్తీక్ మాట్లాడుతూ, "ఇంత గొప్ప చరిత్ర, ప్రపంచ గుర్తింపు కలిగిన టోర్నమెంట్ అయిన హాంకాంగ్ సిక్సెస్‌లో టీమ్ ఇండియాకు నాయకత్వం వహించడం గౌరవంగా ఉంది. ఇంత అద్భుతమైన రికార్డులు కలిగిన ఆటగాళ్ల బృందానికి నాయకత్వం వహించాలని నేను ఎదురు చూస్తున్నాను" అని తెలిపాడు. కార్తీక్ 2004లో భారత జట్టులోకి అరంగేట్రం చేసి 2022లో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. టీమిండియా తరపున 26 టెస్టులు, 94 వన్డేలు, 60 టీ20లు ఆడిన ఈ అనుభవజ్ఞుడిని తిరిగి మైదానంలోకి చూడటం అభిమానులు ఆనందంగా ఉంటుంది. అతను 257 ఐపీఎల్ మ్యాచ్‌లలో కూడా ఆడాడు. 3,577 పరుగులు చేశాడు. కార్తీక్‌కు ఐపీఎల్‌లో అనేక జట్లకు ఆడిన అనుభవం ఉంది. అతను ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడాడు.టోర్నమెంట్‌కు కార్తీక్ అందించిన సహకారం గురించి క్రికెట్ హాంకాంగ్ చైర్మన్ బుర్జీ ష్రాఫ్ వ్యాఖ్యానిస్తూ, "హాంకాంగ్ సిక్సర్స్ 2025 కోసం టీమ్ ఇండియా కెప్టెన్‌గా దినేష్ కార్తీక్‌ను స్వాగతిస్తున్నందుకు మేం చాలా సంతోషంగా ఉన్నాం. అతని నాయకత్వం, అనుభవం పోటీకి అపారమైన విలువను జోడిస్తాయి. అతని ఉనికి ఈ అద్భుతమైన క్రికెట్ పండుగను చూడటానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఆకర్షిస్తుందని మేం విశ్వసిస్తున్నాం" అని అన్నారు.

# అనసవరంగా కవ్వించారు..

- బ్రహ్మోస్ లాంటి షాట్లతో వాళ్లు రిప్లై ఇచ్చారు
- పాక్ ప్లేయర్లపై మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా

టీమిండియా చేతుల్లో వరుసగా ఓడిపోతున్న పాకిస్థాన్ పై ఆదేశ మాజీ ప్లేయర్ డానిష్ కనేరియా అసహనం వ్యక్తం చేశాడు. తమ చేష్టలతో అనవసరంగా టీమిండియా ఆటగాళ్లను రెచ్చగొట్టారని దుయ్యబట్టాడు. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఆసియాకప్ సూపర్-4 లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ (58) స్టన్నింగ్ ఫిఫ్టీతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో శివమ్ దూబేకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ను 18.5 ఓవర్లలో 4 వికెట్లకు 174 పరుగులు చేసి .. మరో 7 బంతులు మిగిలి ఉండగానే, భారత్ ఈజీ విక్టరీ సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ ధనాధన్ ఫిఫ్టీ (39 బంతుల్లో 74, 6 ఫోర్లు, 5 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచి, జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. బౌలర్లలో హరీస్ రౌఫ్ కు రెండు వికెట్లు దక్కాయి. తాజా విజయంతో సూపర్-4 పట్టికలో అగ్రస్తానాన్ని భారత్ సాధించింది. మ్యాచ్ తర్వాత కనేరియా మీడియాతో మాట్లాడుతూ.. పాక్ ప్లేయర్లపై ఫైరయ్యాడు..పాక్ బ్యాటింగ్ సమయంలో ఓపెనర్ షాహిబ్జాదా ఫర్హాన్ ఫిఫ్టీ పూర్తయ్యాక ఏకే-47 సిగ్నల్ తో భారత ఆటగాళ్లను కవ్వించాడని కనేరియా గుర్తు చేశాడు. ఆ తర్వాత ఇండియా బ్యాటింగ్ సమయంలో ఓపెనర్లు అభిషేక్, శుభమాన్ గిల్ బ్రహ్మోస్ మిస్సైళ్ల లాంటి షాట్లతో విరుచుకుపడ్డారని పేర్కొన్నాడు. భారత విధ్వంసక బ్యాటింగ్ కు పాక్ వద్ద సమాధానం లేకుండా పోయిందని, ఆటగాళ్లంతా చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయారని తెలిపాడు. ఇండియా బ్యాటింగ్ ముందు ఎంత పెద్ద లక్ష్యమైనా ఇట్టే కరిగిపోతుందని, బ్యాటింగ్ పవర్ సత్తా బాగుందని ప్రశంసించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ పక్కా ప్రణాళికతో మైదానంలో బరిలోకి దిగాల్సి ఉందని పాక్‌కు సూచించాడు. ఒటములను కప్పి పుచ్చుకునేందుకు పాక్ సాకులు వెతుకుతోందని కనేరియా విమర్శించాడు. తొలి మ్యాచ్ లో హ్యాండ్ షేక్ వివాదం, తర్వాత మ్యాచ్ రిఫరీ అండీ పైక్రాఫ్ట్ పై ఐసీసీకి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఇక తాజా మ్యాచ్ లో ఫఖార్ జమాన్ క్యాచ్ ఔట్ పై రాద్ధాంతం చేస్తోందని, వికెట్ కీపర్ సంజూ శాంసన్ పట్టిన క్యాచ్ క్లీన్ గా ఉందని ప్రశంసించాడు. ఓటమిపై దృష్టి మళ్లించేందుకే పాక్ ఇలా చేస్తోందని విమర్శించాడు. ఏదేమైనా ఈ మ్యాచ్ లో పాక్ ఆటగాళ్లు క్లూ లెస్ గా కనిపించారని, భారత బ్యాటింగ్ ముందు తేలిపోయారని పేర్కొన్నాడు. ఇక సూపర్ -4కి నాలుగు జట్లు అర్హత సాధించాగా.. తమ తొలి మ్యాచ్ ల్లో పాక్ పై ఇండియా, శ్రీలంకపై బంగ్లాదేశ్ గెలుపొందాయి. బుధవారం లంకతో పాక్, బంగ్లాతో ఇండియా తలపడనున్నాయి. లంక-బంగ్లా మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. ఇండియా-బంగ్లా మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్ బెర్త్ దాదాపుగా ఖరారు చేసుకుంటుంది. 2023 లో టోర్నీ గెలిచిన భారత్, డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగుతోంది.





# బాలీవుడ్‌లో బంపరాఫర్ కొట్టేసిన ఓజి యాక్టర్?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వస్తున్న ఓజి సినిమాపై ఎంత హైప్ క్రియేట్ అయిందో చూస్తూనే ఉన్నాం. ఈ హైప్ వల్ల అందులో నటించిన ప్రతీ ఒక్కరూ చాలా ఫేమస్ అయిపోతున్నారు. అందులో భాగంగానే కోలీవుడ్ యాక్టర్ అర్జున్ దాస్ కూడా ఓజి సినిమాతో బాగా పాపులర్ అయ్యారు. ఓజి కంటే ముందు నుంచే అర్జున్ దాస్ గొప్ప నటుడు, ఆయనకు మంచి గుర్తింపు కూడా ఉంది.

ఖైదీ, మాస్టర్ మరియు పలు ఇతర సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ దాస్, ఇప్పుడు ఓజి లో ఓ కీలకపాత్ర చేస్తున్నారు. ఓజి ట్రైలర్ రిలీజైన దగ్గర నుంచి సినిమాలో అర్జున్ దాస్ క్యారెక్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. ఓజి ట్రైలర్ తోనే అర్జున్ దాస్ విపరీతమైన క్రేజ్, ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అందులో భాగంగానే ఇప్పుడాయనకు ఓ బాలీవుడ్ ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది.

అర్జున్ దాస్ కు బాలీవుడ్ ఆఫర్ రావడం నిజమే అయితే, ఆ సినిమానే ఈ టాలెంటెడ్ నటుడు చేసే మొదటి బాలీవుడ్ మూవీ కానుంది. బాలీవుడ్ మీడియా వర్గాల సమాచారం ప్రకారం ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రాబోతున్న డాన్3లో అర్జున్ దాస్ విలన్ గా నటించనున్నారని తెలుస్తోంది. డాన్3 కోసం ఫర్హాన్ ఇప్పటికే అర్జున్ దాస్ తో డిస్కషన్స్ కూడా మొదలుపెట్టారని, చిత్ర హీరో కూడా అర్జున్ ను సినిమాలోకి తీసుకోవడంపై ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారని అంటున్నారు.

డాన్3 లో ఫర్హాన్ అక్తర్ ఎక్కువ షేడ్స్ ఉన్న ఓ పాత్రను డిజైన్ చేయగా, దానికి అర్జున్ అయితే సరైన న్యాయం చేస్తారని అందరూ భావిస్తున్నారట. డాన్3లో రణ్‌వీర్ సింగ్ హీరోగా నటిస్తుండటంతో, విలన్ గా అర్జున్ దాస్ నటిస్తే మాత్రం వీరిద్దరి మధ్య వార్ నెక్ట్స్ లెవెల్ లో ఉండటం ఖాయం. అర్జున్ దాస్ ఇప్పటివరకు ఎన్నో సినిమాలు చేసినప్పటికీ అతనికి ఓజి సినిమాతో వచ్చిన పాపులారిటీ, క్రేజ్ హాట్ టాపిక్ గా మారింది. అది కూడా కేవలం ట్రైలర్ తోనే ఈ రేంజ్ క్రేజ్ మాటలు కాదు మరి. మరి ఈ సినిమాతో వచ్చిన క్రేజ్ ను అర్జున్ ఏ విధంగా వాడుకుంటారో చూడాలి.

# ఓజి ప్రియాంక కెరీర్ ను మలుపు తిప్పుతుందా?



హీరోయిన్లకు అందమొక్కటే సక్సెస్ ను అందించదు. ఆ సక్సెస్ కోసం ఎంతో కష్టపడాల్సి వస్తుంది. అందంతో పాటూ, తెలివి, నటన అన్నింటికంటే ముఖ్యమైనది సరైన కథలను ఎంపిక చేసుకోవడం. ఇవన్నీ సక్సెస్ కు మెయిన్ ఫార్ములాస్. ఈ ఫార్ములాస్ వల్లే ఎంతో మంది హీరోయిన్లు కెరీర్లో సూపర్ సక్సెస్ అవగా, మరికొందరు అందం, ప్రతిభ ఉండి కూడా వెనుకబడి పోతున్నారు. టాలెంట్ ఉన్నా సక్సెస్ రేట్ చాలా తక్కువ అందులో ప్రియాంక అరుళ్ మోహన్ ఒకరు. తన అందంతో ఎంతో మంది యూత్ ను ఎట్రాక్ట్ చేసి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను ఏర్పరచుకున్నారు ప్రియాంక. ఆన్ స్క్రీన్ మాత్రమే కాకుండా ఆమె ఆఫ్ లైన్ లో కూడా ప్రియాంక ఉండే విధానం, ప్రవర్తించే తీరు చాలా మందిని మెప్పించి, ఆమెకు ఎక్కువ మందిని దగ్గరకు చేసింది. అయితే ఎంత అందమున్నా, ఫ్యాన్స్ ఉన్నా ప్రియాంకకు సక్సెస్ రేట్ చాలా తక్కువనేది ఒప్పుకోవాల్సిన వాస్తవం. మొదటి భారీ సినిమా ఓజినీ.. అలాంటి ప్రియాంకకు ఇప్పుడు ఓ భారీ అవకాశం ఓజి రూపంలో దక్కింది. ఇప్పటివరకు టాలీవుడ్ లో మిడ్ రేంజ్ సినిమాల్లోనే నటించిన ప్రియాంకకు ఓజి సినిమానే మొదటి భారీ బడ్జెట్ సినిమా. అందులోనూ ఆమె పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన జోడీగా నటించడమంటే ప్రియాంకకు అది గోల్డెన్ ఛాన్సే. ఓజిలో ఓజాస్ గంభీర భార్య కన్మణి పాత్రలో ప్రియాంక కనిపించనున్నారు. ఓజిలో కథను మలుపు తిప్పే పాత్రలో సినిమాలో ఆమె క్యారెక్టర్ నిడివి మరీ ఎక్కువగా ఉండకపోయినా సినిమాలో తన క్యారెక్టర్ చాలా కీలకమని ప్రియాంక మొదటి నుంచే చెప్పుకుంటూ వస్తున్నారు. పైగా ట్రైలర్ చూశాక ఆ విషయం నిజమని కూడా అర్థమైంది. సినిమాకు ఎంతో కీలకమైన ఫ్యామిలీ డ్రామాలో ప్రియాంక క్యారెక్టర్ కీలకంగా ఉంటుందని, తన క్యారెక్టరే సినిమాను మలుపు తిప్పుతుందని ఇప్పటికే ప్రియాంక చెప్పారు. అందుకే ఓజి సినిమా తన కెరీర్ ను మలుపు తిప్పే టర్నింగ్ పాయింట్ అవుతుందని ప్రియాంక ఈ సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఓజి సినిమా హిట్టై తన క్యారెక్టర్ కు మంచి మార్కులు పడితే మాత్రం ప్రియాంకకు మరిన్ని స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్సులు దక్కే అవకాశముంది.



# సోషల్ మీడియా షేక్ చేస్తున్నరుక్మిణి..!

రుక్మిణి వసంత్ ప్రెజంట్ యూత్ ఆడియన్స్ కి ఒక క్రష్ గా మారింది. కన్నడలో సినిమాలు చేస్తున్న ఈ అమ్మడు సప్త సాగరాలు దాటి సినిమాతో సౌత్ ఆడియన్స్ అందరికీ దగ్గరైంది. ఇప్పటికే తమిళ్ లో వరుస క్రేజీ ప్రాజెక్ట్ లు చేస్తున్న అమ్మడు మోస్ట్ హ్యాపెనింగ్ మూవీ కాంతారా ప్రీక్వెల్ లో ఛాన్స్ అందుకుంది. కాంతారా సినిమాకు ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే.. ఆ క్రేజ్ ని మరింత పెంచేలా రుక్మిణి తోడవుతుంది. కాంతారా ప్రీక్వెల్ లో రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో నటిస్తుంది. మహారాణి గెటప్ లో రుక్మిణి పోస్టర్ రిలీజ్ తోనే సూపర్ అనేశారు. యూత్ ఆడియన్స్ లో క్రేజ్.. ఇక కాంతారా ప్రీక్వెల్ ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ కాగా అందులో రుక్మిణి సీన్స్ అయితే వేరే లెవెల్ అనేలా ఉన్నాయి. రుక్మిణి వసంత్ కనకావతి రోల్ లో వారెవా అనిపించేసింది. అసలే యూత్ ఆడియన్స్ లో ఆమె క్రేజ్ ఒక రేంజ్ లో ఉండగా కాంతారా ట్రైలర్ లోనే రుక్మిణి వసంత్ సీన్స్ ఇంప్రెస్ చేశాయి. కాంతారా లో ఆమెను తీసుకోవడానికి రీజనే ఆమెకు ఉన్న ఈ పాపులారిటీ వర్క్ అవుట్ అవుతుందని. జస్ట్ ట్రైలర్ రిలీజ్ అయ్యింది అంతే అందులో ఆమె షాట్స్ ని ఫోటోల రూపంలో సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఏ హీరోయిన్ కి రాని క్రేజ్ రుక్మిణి వసంత్ కి వచ్చింది. ఆమె క్యూట్ లుక్స్ ఇప్పటికే ఎంతోమంది హృదయాలను కొల్లగొడుతుంటే కాంతారా లో యువరాణి పాత్రలో ఆమె క్రేజీగా అనిపిస్తుంది. కాంతారా ప్రీక్వెల్ లో మెయిన్ హైలెట్స్ చాలా ఉన్నా కూడా వాటిలో రుక్మిణి వసంత్ కూడా ఒకటిగా మారేలా ఉన్నాయి. కాంతారా ప్రీక్వెల్ లో రుక్మిణి వన్ ఆఫ్ ది ఎట్రాక్టింగ్ పాయింట్ గా మారింది. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ మూవీ.. తెలుగులో కూడా రుక్మిణికి సూపర్ క్రేజ్ ఏర్పడింది. అందుకే అమ్మడిని ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ మూవీకి ఓకే చేశారు. ఆల్రెడీ కోలీవుడ్ లో అమ్మడు విజయ్ సేతుపతి, కార్తికేయతో నటించింది. అక్కడ కూడా స్టార్ లీగ్ లోకి వెళ్లింది రుక్మిణి. తప్పకుండా రుక్మిణి వసంత్ సౌత్ నెంబర్ 1 హీరోయిన్ గా సత్తా చాటే ఛాన్స్ ఉంది. కాంతారా ప్రీక్వెల్ క్లిక్ అయితే రుక్మిణి రేసులో మరింత దూసుకెళ్లే ఛాన్స్ ఉంటుంది. కన్నడ భామలకు టాలీవుడ్ లక్కీ అని తెలిసిందే. సో రష్మిక తర్వాత రుక్మిణి కూడా టాలీవుడ్ టాప్ లేపే రేంజ్ లో ఛాన్స్ లు అందుకునేలా ఉంది.

# ఫ్యాన్స్‌కి 'మిరాయ్' కానుక..

## థియేటర్‌లో ఇక సందడే సందడి



తేజాసజ్జా, మంచు మనోజ్‌లు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మిరాయ్' యాక్షన్, సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సెప్టెంబర్ 5వ తేదీన విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా 'వైబ్ ఉంది బేబి' అంటూ సాగే పాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ పాట కొంత యవతను విపరీతంగా ఆకట్టుకుంది. అయితే థియేటర్‌కి వెళ్లిన జనాలకు మాత్రం నిరాశే మిగిలింది. ఈ పాట లేకుండానే సినిమాను ప్రదర్శించారు. ఆసక్తికరంగా సాగే కథ, కథనాలకు ఈ పాట అడ్డు పడుతోందని తీసేసినట్లు దర్శకుడు కార్తీక్ తెలిపారు. అయితే పాట ఉంటే బాగుండేది అని ప్రేక్షకుల నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చింది. దీంతో పాటను మళ్లీ చిత్రంతో జత చేస్తున్నారు. మంగళవారం నుంచి థియేటర్‌లో 'వైబ్' పాట సందడి మొదలువుతుంది. "చాట్‌బాస్టర్ వైబ్ సాంగ్‌ను నేటి నుంచి ప్రపంచవ్యాప్తంగా 'మిరాయ్' ప్రదర్శితమవుతున్న అన్ని షోలలోనూ యాడ్ చేస్తున్నాం" అని చిత్ర నిర్మాణ సంస్థ తెలిపింది. ఈ పాటకు గౌర హరి సంగీతం అందించగా.. కృష్ణకాంత్ సాహిత్యం అందించారు. అర్మాన్ మాలిక్ ఈ పాట పాడారు.

# ప్రేక్షకులను బాగా నవ్వించే సినిమా'మిత్ర మండలి'

బన్నీ వాస్ నిర్మాణ సంస్థ బీవీ వర్క్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్, వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో వస్తున్న 'మిత్ర మండలి' చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం., విష్ణు ఓఐ, రాగ్ మయూర్, ప్రసాద్ బెహారా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ తదితరులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న 'మిత్ర మండలి' అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. టీజర్, కత్తందుకో జానకి, స్వేచ్ఛా స్టాండు పాటలకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత.. 'మిత్ర మండలి' చిత్ర బృందం మూడో గీతం 'జంబర్ గింబర్ లాలా'ను విడుదల చేసింది. హైదరాబాద్‌లోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జరిగిన ఈవెంట్‌లో ఈ పాటను ఆవిష్కరించింది. లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం చిత్ర బృందంతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ.. "ఈ సినిమాలో అందరూ కుర్రోళ్లే. అందుకే వీళ్లందరితో కలిసి నటించాలనే ఉద్దేశంతో ఈ సినిమా అంగీకరించాను. నాకు అత్యంత ఆప్తుడు బన్నీ వాసు.. బ్రహ్మానందం ఈ సినిమాలో ఎలాగైనా ఉండాలని, నన్ను తీసుకొచ్చాడు. అందరూ హాయిగా నవ్వుకునే సినిమా తీయాలనే గొప్ప ఆలోచన చేసిన నిర్మాతలు కళ్యాణ్, భాను, విజయేందర్ నా అభినందనలు"అని అన్నారు.




# గుడ్‌న్యూస్ చెప్పిన బాలీవుడ్ కపుల్.. తల్లి కాబోతున్న కత్రినా..

ముంబై: బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫోటోని అభిమానులతో పంచుకున్నారు. "ఆనందం, కృతజ్ఞతతో నిండిన హృదయాలతో మా జీవితంలోకి సరికొత్త, గొప్ప అధ్యాయాన్ని ప్రారంభించబోతున్నాము" అంటూ విక్కీ కౌశల్, కత్రినా కైఫ్ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ కొంత సమయంలోనే వైరల్‌గా మారింది. సినీ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613